రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 25, 2014

# నిరసనను తెలిపే హక్కు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు చట్టబద్ధమైన రాజకీయ చర్య. నిరసన అనేది ఒక విధమైన భావప్రకటన. తన అసమ్మతిని తెలిపే హక్కు ప్రతి పౌరునికీ ఉంటుంది అన్నదానిలో సందేహం లేదు, నిరసన కూడా ఒక విధమైన అసమ్మతి.

ఈ హక్కును ఒక ఎన్నికైన ప్రభుత్వం యొక్క నాయకునికి ఇవ్వకూడదా? ఈ ప్రశ్నను ఢిల్లీ ముఖ్య మంత్రి గారు రేకెత్తించారు. ఒక ఎన్నుకోబడిన ప్రభుత్వం, దాని నాయకునికి రాజ్యాంగబద్దంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ఉన్నది. ఢిల్లీ లోని ఎ.ఎ.పి. ప్రభుత్వం వ్యవహరించిన తీరును పరిశీలిస్తే, ఆ ప్రశ్నకు జవాబు కొట్టొచ్చినట్టు కనబడుతూనే ఉన్నది. మంత్రులూ సచివాలయంను విడనాడారు. ధర్నాను నిర్వహించకూడని స్థలంలో నిర్వహించి పోలీసులను ఆశ్చర్యానికి గురిచేసారు. వారు చట్టాన్ని ధిక్కరించారు. ఎక్కువ సంఖ్యలో వచ్చి ధర్నాలో పాల్గొనమని వారి మద్దతుదారులకు సానుభూతిపరులకు ఎస్.ఎం.ఎస్. ద్వారా తెలిపారు. వారిమద్దతుదారులు పోలీసులు పెట్టిన అడ్డంకులను తొలగించేందుకు ప్రయత్నించారు. అరాచకం కూడా ఒక విధమైన పాలనా పద్ధతి అని ప్రభుత్వ అధిపతి వాదిస్తూ ఒక ప్రసంగాన్ని చేసారు. పోలీసులు సెలవు మీద పోవాలని, వారి యూనిఫారంను విడిచి, నిరసనలో పాల్గొనాలని ఆయన కోరారు, రాజపత్ లో జరగాల్సిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు తమ లక్షలాది మద్దతుదారులను రప్పించడంద్వారా భంగం కలిగిస్తామని బెదిరించారు. ఢిల్లీ పోలీసులుగనుక అతని మాటకు విలువనిచ్చి వారి బాధ్యతలను విడనాడి ఉంటే, దానికితోడు ఆయన మద్దతుదారులు రాజపత్ లోని గణతంత్ర దినోత్సవ వేడుకలకు భంగం

కలిగించి ఉంటే, దానిని రాజ్యాంగ బద్ధముగా పాలనచేయడం అని అంటారా. దీనికి ఖచ్చితమైన జవాబు, 'కాదు' అనేదే.

రాజఘాట్ లో నిరాహార దీక్షలో భాగంగా బైటాయించడం, పోలీసులను తమ బాధ్యతలను విస్మరించమని ప్రోత్సాహించడం, గణతంత్ర దినోత్సవ వేడుకలకు భంగం కలిగించడం అనే అంశాలు విభిన్నమైనవి. శ్రీ అరవింద్ కేజ్రీవాల్ గారు ఈ విషయాన్ని తెలుసుకొంటారని భావిస్తాను.

✱ ✱ ✱ ✱ ✱